ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-07-2025,బుధవారం

## నేడు పోలవరం ప్రాజెక్టుపై
# మోదీ సమీక్ష

**న్యూఢిల్లీ, జూలై29:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అతి కీలకమైన పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీ సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమీక్షపీఎం ప్రగతి కార్యక్రమం కింద వర్చువల్ విధానంలో జరుగనుంది. ప్రాజెక్టు నిర్మాణం ఎటువంటి దశలో ఉందో తెలుసుకునేందుకు, ఇప్పటి వరకూ పూర్తయిన పనులు, ఎదురవుతున్న సవాళ్లు తదితర అంశాలపై ప్రధానమంత్రి అధికారులతో చర్చించనున్నారు. ముంపు సమస్యపై రాష్ట్రాల అభిప్రాయాలు ఈసమీక్షలో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలు కూడా పాలుపంచుకోనున్నాయి. ఈ రాష్ట్రాలు పోలవరం ప్రాజెక్టు వల్ల తమ రాష్ట్రాల్లో ఏర్పడే ముంపు సమస్యపై గతంలో నుంచి అభ్యంతరాలు వ్యక్తం చేస్తూవచ్చాయి. ఈఅంశాన్ని ప్రధానమంత్రి ముందుకు తెచ్చి, పరిష్కార మార్గాలు అన్వేషించేందుకు అధికారులు చర్చించనున్నారు. జలవనరుల పంచాయితీ నెగటివ్ ప్రభావాన్ని తగ్గించేందుకు పటిష్ట వ్యూహాలు రూపొందించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. అధికారుల సమీక్షసమావేశంలో భాగస్వామ్యం, ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులు, కేంద్ర జలవనరుల శాఖ ప్రతినిధులు హాజరవుతున్నారు. ప్రాజెక్టుకు సంబంధించి ఆర్థిక, సాంకేతిక అంశాలతో పాటు, భూసేకరణ, పునరావాసం వంటి అంశాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. పోలవరం పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌కు నీటి, విద్యుత్, సాగునీరు వంటి రంగాల్లో భారీ లాభాలు చేకూరనున్నాయి. అందుకే ఈ సమీక్షపై ప్రజలు, పాలకులు ప్రత్యేక ఆసక్తి కనబర్చుతున్నారు.



# జీఎస్ఎల్వీ ఎఫ్16 ప్రయోగం

**శ్రీహరికోట, జూలై30:** శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జులై 30, 2025 సాయంత్రం 5:40 గంటలకు 16 రాకెట్ ద్వారా నిసార్ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపనున్నారు. ఇస్రో, నాసా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ ఉపగ్రహం ప్రపంచంలోనే తొలి డ్యూయల్‌ఫ్రీక్వెన్సీ రాడార్ ఉపగ్రహంగా గుర్తింపు పొందింది. ఈ ప్రయోగం భారత అంతరిక్ష పరిశోధనలో మరో మైలురాయిగా నిలవనుంది. నిసార్ ఉపగ్రహం యొక్క ప్రత్యేకతలు నిసార్ ఉపగ్రహం నాసా జెట్ ప్రొపల్షన్ ల్యాబరేటరీ మరియు ఇస్రో స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ సంయుక్తంగా రూపొందించాయి. ఇది ఎల్-బ్యాండ్, ఎస్-బ్యాండ్, ఎస్, ఎ, ఆర్ టెక్నాలజీతో పనిచేస్తుంది. 12 మీటర్ల వ్యాసం కలిగిన యాంటెన్నాతో భూమిని అధిక రిజల్యూషన్‌తో స్కాన్ చేస్తుంది. ఈ ఉపగ్రహం పగలు, రాత్రి, అన్ని వాతావరణ పరిస్థితుల్లో ఫొటోలు తీసే సామర్థ్యం కలిగి ఉంది. డ్యూయల్‌ఫ్రీక్వెన్సీ రాడార్ సాంకేతికత నిసార్ ఉపగ్రహం డ్యూయల్‌ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపర్చర్ రాడార్‌ను ఉపయోగిస్తుంది, ఇది ప్రపంచంలో మొట్టమొదటి ఈ రకం ఉపగ్రహం. ఇది భూమిపై అడవులు, పంటలు, జలవనరులు, మంచు ప్రాంతాలు, కొండ చరియలు వంటి వివిధ భౌగోళిక లక్షణాలను స్కాన్ చేస్తుంది. ప్రతి 12 రోజులకు ఒకసారి భూమిని పూర్తిగా స్కాన్ చేసి, అధిక నాణ్యత డేటాను అందిస్తుంది. విపత్తు నిర్వహణలో నిసార్ పాత్ర నిసార్ ఉపగ్రహం భూకంపాలు, సునామీలు, వరదలు, అగ్నిపర్వత పేలుళ్లు, కొండ చరియల విరిగిపడే ముప్పును ముందస్తుగా గుర్తించి, విపత్తు నిర్వహణకు సహకరిస్తుంది. ఈ డేటాప్రభుత్వాలు, శాస్త్రవేత్తలకు ఉచితంగా అందుబాటులో ఉంటుంది. 2,393 కేజీల బరువున్న ఈ ఉపగ్రహం 743 >>2

# డీప్ ఫేక్ వీడియోస్




**హైదరాబాద్, జూలై30:** తెలంగాణ పోలీసులు సామాజిక మాధ్యమాల వినియోగదారులకు కీలక హెచ్చరిక జారీచేశారు. ఎలాంటి వీడియోను చూసిన వెంటనే ఫార్వార్డ్ చేయకూడదని సూచించారు. ఇటీవలి కాలంలో మార్ఫింగ్ వీడియోలు అధికంగా వైరల్ అవుతున్నాయి. ప్రముఖుల వీడియోలను ఎడిట్ చేసి తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో తప్పుడు వీడియోలు తయారు చేసున్నారు. పెట్టుబడులు పెట్టాలని, కంపెనీలను ప్రమోట్ చేస్తున్నట్లు నమ్మించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పోలీసుల స్పష్టమైన హెచ్చరిక సోషల్ మీడియాలోని ప్రతివీడియో నిజంకాదు. ఇలాంటి వీడియోలను ఫార్వార్డ్ చేయవద్దు"అని పోలీసులు ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. డీప్‌ఫేక్ టెక్నాలజీతో తప్పుడు ప్రచారాలు పెరుగుతున్నాయని అధికారులు హెచ్చరించారు. ఇవి విద్వేషాలను రేపే అవకాశం ఉందని తెలిపారు. నిజానిజాలు తెలుసుకోవడం ముఖ్యమేవీడియోల నిజానిజాలు తెలుసుకోకుండా వాటిని >>2



## ఈ పురుగుల అన్నం మాకొద్దు..

**గద్వాలజిల్లా, జూలై30:** కోటి విద్యలుకూటి కోసమేనంటారు. తినేఆహారం, తాగేనీరు పరిశుభ్రంగా లేకపోతే రోగాలతో సతమతమవ్వాల్సిందే. బతికేందుకు తింటే బతుకునే బలి తీసుకునేలా ఉంటున్నదని విద్యార్థులు వాపోతున్నారు. ఈతిండి మాకొద్దని రోడ్డెక్కి నిరసన తెలుపుతున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గద్వాలజిల్లా అలంపూర్ మండలం పుల్లూరు గ్రామంలోని మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో తాగునీరు రాక ఉప్పునీరుతాగుతున్నామని, పురుగుల అన్నం తింటున్నామని, మరుగుదొడ్లు సరిగ్గాలేక బహిర్భూమికి పంటపొలాల్లోకి వెళ్తున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఈపురుగుల అన్నం తినలేమని, తమకు మంచి అన్నం పెట్టాలని కోరుతూ విద్యార్థులు పాదయాత్ర చేస్తున్నారు. అలంపూర్ నుండి గద్వాల కలెక్టరేట్ వరకు 32 కిలో మీటర్లు పాదయాత్రగా విద్యార్థులు వెళ్తున్నారు. అధికారుల్లో చలనం లేదు మిషన్‌భగీరథ నీరురాక ఫ్లోరైడ్ నీరుతాగుతున్నామని, గత సంవత్సరం నుండి చెబుతున్నా అధికారుల్లో చలనం లేదని పాదయాత్ర చేసిన విద్యార్థులు వాపోతున్నారు. తమ సమస్యలు చెప్పడానికి గురుకుల విద్యార్థులు అలంపూర్‌చౌరస్తా నుండి కలెక్టర్ ఆఫీస్ వరకుపాదయాత్రగా వెళ్లారు. అధికారులు సరైనచర్యలు తీసుకుని, నిరు పేదవిద్యార్థులకు సరైన ఆహారం అందిస్తే బాగుంటుంది. ఆరోగ్యం బాగుంటేనే చక్కగా చదువుకు ఉజ్వల భవితకు బాటలు వేసుకోగలరని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## భారీగా పెరిగిన పసిడి ధరలు



**హైదరాబాద్, జూలై30:** బంగారం ధరలు పసిడి ప్రియులకు మళ్లీ షాక్ ఇచ్చాయి. గత కొన్ని వారాలుగా బంగారం ధరల్లో కనిపించిన స్వల్ప తగ్గుదల పెట్టుబడిదారులు, వినియోగదారులకు ఊరటనిచ్చినప్పటికీ, ఇప్పుడు మళ్లీ పసిడి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రెండు రోజుల క్రితం లక్షకు దిగిన బంగారం ధరలు తిరిగి మళ్లీ లక్ష మార్క్‌ను తాకాయి. ఈ పరిస్థితి బంగారం కొనుగోలు చేయాలనుకునే వారిలో ఆందోళన కలిగిస్తోంది. మరో రెండు రోజుల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు అమల్లోకి రాబోతున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారులు అలర్ట్ అయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా పరిస్థితులు ఈ సుంకాలతో ఆందోళనకరంగా మారుతాయేమోనని ఆలోచనలో పడ్డారు. దీంతో సురక్షితమైన పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకుంటున్నారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో బ్ని ధర గ్రాముకు రూ.10,048 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో జూలై 30 బుధవారం బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము బంగారం ధర 66 రూపాయలు పెరిగింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.10,048 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర 9,210 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.7,536 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ. 6,600 పెరిగి రూ. 10,04,800 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.6,000 పెరిగి రూ. 9,21,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100గ్రాములురూ.4,900పెరిగిరూ.7,53,600 వద్దట్రేడ్‌అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను చూసినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,00,480 దగ్గర ట్రేడ్ అవుతోంది.

**గమనిక:** అలాగే 10గ్రాముల 22క్యారట్ల బంగారం ధర రూ.91,500 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18క్యారట్ల బంగారంధర రూ.75,360 గా నమోదైంది విశాఖపట్నం విషయానికి వస్తే.10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.99,820 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.91,500 పలుకుతోంది. >>2

## ఆగస్టు 25 నుంచి 31 దాకా
# రేషన్ కార్డుల పంపిణీ

### కొత్తగా 9 లక్షల మందికి పైగా కార్డులు మంజూరు: మంత్రి నాదెండ్ల



**విజయవాడ, జూలై29:** రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25 నుంచి 31 వరకూ రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు పౌరసరఫరాల మంత్రి నాదెండ్లమనోహర్ ప్రకటించారు. ఎక్కడా అక్రమాలకు ఆస్కారం లేకుండా స్మార్ట్‌కార్డులు రూపొందించామని తెలిపారు. కొత్తగా 9లక్షల మందికిపైగా రేషన్‌కార్డులు మంజూరుచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సీఎంచంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణు ఈకార్డులు అందిస్తారని, ఇంకా జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇస్తారని చెప్పారు. అలానే కొత్తగాఇచ్చే రేషన్‌కార్డులు అన్ని ఉచితంగా అందిస్తామని మంత్రి నాదెండ్లమనోహర్ వెల్లడించారు. జాతీయ ఆహర భద్రతా చట్టం ప్రకారం కేంద్రం సాయంతో రాష్ట్ర ప్రభుత్వం రైస్ కార్డులు ఇస్తుందని మంత్రి మనోహర్ తెలిపారు. పాత విధానాన్ని మార్చి స్మార్ట్ రైస్ కార్డులు ఇచ్చేందుకు డిజిటలైజ్ చేశామని, అలానే కార్డులపై ఎక్కడా నాయకుల ఫొటోలు ఉండకుండా డిజైన్ చేశామని వెల్లడించారు. కుటుంబ సభ్యులఫొటోలు మాత్రమే ఈ కార్డులో ఉండనున్నాయని అన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులను డెబిట్, క్రెడిట్ కార్డు సైజులలో ఇవ్వబోతున్నామని, ఇంకా కుటుంబ సభ్యుల వివరాలు, కార్డునెంబర్లు కనిపించేలా చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్లమనోహర్ తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా ట్రాన్సక్షన్ జరిగిన వెంటనే సెంట్రల్ ఆఫీ సులో తెలుస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 29,786 రేషన్ షాపులలో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు ఇవ్వాలని ఆదేశిస్తున్నామని మంత్రి తెలిపారు. 65 ఏళ్ల దాటిన వృద్ధులకు 26వ తేదీ నుంచి 30వ తేదీల మధ్య సరుకులు హోం డెలివరీ చేస్తామని అన్నారు. దీపం పథకంలో ఎలాంటి లోపం లేకుండా 3 ఆయిల్ కంపెనీలతో ప్రతి వారం సమీక్షలు చేస్తున్నామని చెప్పారు. రెండవ విడతలో ఈ రోజు వరకూ 93 లక్షల 86 వేల మందికి డెలివరీ ఇచ్చామని అలానే లబ్ధిదారులు దీపం 2 పథకాన్ని ఈ నెల 31వ తేదీలోపు వినియోగించుకో వాలని సూచించారు.



## పార్లమెంట్‌లో హిందూ -భారతీయ నినాదాలతో దద్దరిల్లింది. >>2

## ధర్మస్థల ఒక్కటే కాదు.. బయటకు రాని అరాచకాలెన్నో..



**బెంగళూరు, జూలై30:** గతకొన్ని రోజులుగా కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థల పుణ్యక్షేత్రం గురించి మీడియాలో విపరీతంగా వార్తలు వెలువడుతున్నాయి. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా వందలమంది అమ్మాయిలు, బాలికలను లైంగికంగా హింసించి, హతమార్చి ఆతర్వాత పూడ్చిపెడుతున్న ఉదంతం తీవ్ర సంచలనంగా మారింది. అక్కడ పనిచేసిన మాజీ పారిశుధ్య కార్మికుడు ధైర్యం చేసి, అక్కడి అరాచకాలను చెప్పడంతో దేశంలోనే ఈ ఉదంతం తీవ్ర విమర్శలకు గురవుతున్నది. 1995 నుంచి 2014 మధ్య ధర్మస్థలంలో పని చేసి, ఆపై మానేసిన మాజీ పారిశుద్ధ కార్మికుడి చెప్పిన వివరాల ప్రకారం వందలాది మృతదేహాలను అందులోనూ మహిళలు, మైనర్ బాలికలని ఎక్కువగా పూడ్చిపెట్టమని బెదిరించారని చెప్పాడు. ఈ మృతదేహాలై అత్యాచారం, హత్యలకు సంబంధించిన గుర్తులు ఉన్నాయని అతను తెలిపాడు. అతని ఆరోపణలకు దగ్గరగా ధర్మస్థలిలో హత్య కేసులు కూడా నమోదైయ్యాయి. వివాదంలో సౌజన్య ఉదంతం సౌజన్యహత్య 2012లో ధర్మస్థలంలో జరిగింది. 17ఏళ్ల విద్యార్థిని అయిన సౌజన్య అత్యాచారం, హత్యకేసు ఈ వివాదంలో అత్యంత ప్రముఖమైనది. ఈకేసులోవిచారణ సరిగా జరగలేదని >>2

## 11 కేజీల 400 గ్రాముల బంగారం చోరీ - ఎస్బీఐలో 10 కోట్లకు లెక్కలు



**హిందూపురం, జూలై30:** దేశవ్యాప్తంగా సంచలనం కలిగిస్తున్న హిందూపురం తూముకుంట లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దోపిడీ ఘటనలో మొ త్తం బంగారు ఆభరణాలు 11 కేజీల 400గ్రాములు చోరీకి గురైనట్లు బ్యాంక్ అధికారులు లెక్కలు తేల్చారు. వీటి విలువ 13 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. అదేవిధంగా నగదు రూ.37.92 >>2

## యూనివర్సల్ సృష్టి సంతాన సాఫల్య కేంద్రానికి తాళాలు





**విజయవాడ, జూలై30:** విజయవాడలో యూనివర్సల్ సృష్టి సంతాన సాఫల్య కేంద్రం పేరుతో నడుస్తోన్న ఆస్పత్రికి సిబ్బంది తాళాలువేసి అందుబాటులో లేకుండా పోయారు. పోలీసులు వచ్చిన సమయంలో ఆస్పత్రి గేటుకు తాళాలు వేసి ఉండడంతో బయట నుండి చూసి వెళ్లిపోయారు. ఈ కేంద్రాన్ని ఎన్టీఆర్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని పరిశీలించారు. ఆస్పత్రి గేటుకు తాళాలు వేసి ఉండడంతో సిబ్బందికి ఫోన్ చేశారు. కిషోర్ అనే-వ్యక్తి వచ్చి తాళాలు తీశారు. అయితే, ఆస్పత్రిలో రికార్డులులేవు. యూనివర్సల్ పేరుతో ఆస్పత్రిని నడుపుతు న్నారని, సృష్టితో సంబంధం లేదని సిబ్బంది చెబుతున్నారు. అయితే, సృష్టి పేరుతో ఉన్న రికార్డులను ఎందుకు మాయం చేశారని, ఆస్పత్రికి ఎందుకు తాళాలు వేశారని సిబ్బందిని డిఎం అండ్ హెచ్ సుహాసిని ప్రశ్నించారు. యూనివర్సల్ సృష్టి పేరుతో నడుస్తున్న ఆస్పత్రిపై తమకు ఫిర్యాదులు రాలేదని ఆమె తెలిపారు. అయితే, ఆస్పత్రికి తాళాలు వేయడం, రికార్డులు మాయం చేయడంపై సమగ్ర విచారణ జరిపి కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని చెప్పారు. తమ విచారణలో అక్రమాలు జరిగాయని తెలిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేరుతోనే నిర్వహించిన కేంద్రాన్నే యూనివర్సల్ సృష్టి అంటూ బోర్డు మార్చారు. అయితే, గతంలో సృష్టి పేరుతో ఉన్న సిబ్బందే వ్యవహారం అంతా నడిపిస్తున్నారు. ఆ కేంద్రం వైద్యు లు డాక్టర్ నమ్రతపై నిషేధం ఉండటంతోపాటు పలు ఆరోపణలూ ఉన్నాయి. దీంతో, ప్రస్తుతం విజయవాడ సెంటర్ను డాక్టర్ కరుణ, వైశాలి పేరుతో నడుపుతున్నారు. వీరిద్దరూ కూడా ప్రస్తుతం అందుబాటులో లేదు. విజయవాడ సూర్యారావుపేటలో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పేరుతో ఆస్పత్రి ఉండేది. దీనిపై అనేక >>2

# పార్లమెంట్‌లో హిందూ-భారతీయ నినాదాలతో దద్దరిలింది.

>> కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన 25మంది పేర్లను చదువుతున్నప్పుడులోక్స భలోఒక్కసారిగా, తీవ్రగ ందరగోళం ఏర్పడింది. ప్రియాంకగాంధీ మృతు లను భారతీయులు అని సంబోధించగా, ట్రెచరీ బెంచీలు (అధికారపక్షంవారు)వారిని హిందువులు "అని నొక్కి చెప్పారు. దీనితో ప్రతిపక్ష ఎంపీలు బిగ్గరగా భారతీయులు అనిఅరిచారు. దీనితో సభ ఒక్కసారిగా హిందూ భారతీయని నాదాలతో మార్మోగిపోయింది. పహల్గాం ఉగ్రదాడిలో మంణి ంచినవారు కూడా మనలా మనుషులే. వారు ఏదోఒక రాజకీయ క్రీడలో బంటులు కాదు. వారు మన దేశానికి చెందిన బిడ్డలు. వాస్తవానికి వారు కూడా అమర వీరులు. మనందరికీ వారి కుటుం బాల పట్ల బాధ్యత ఉంది. బాధిత కుటుంబాలకు నిజం తెలుసుకునే హక్కు ఉంది అని ప్రియాంకగాంధీ పేర్కొన్నారు. కేంద్రాన్ని పలు ప్రశ్నలు సంధించిన ప్రియాంకగాంధీ అంతకుముందు పహల్గాం ఉగ్రదాడి బాధ్యత ఎవరిదని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. జమ్ముకశ్మీర్లో, సాధారణ పరిస్థితులు నెలకొంటే పహల్గాం ఉగ్రదాడి ఎలా జరిగిందని అడగారు. ఆపరేషన్ సింధూర్ పై చర్చ సందర్భంగా లోక్ సభలో మాట్లాడిన ఆమె కేంద్రానికి పలుప్రశ్నలు సంధించారు. టీఆర్ఎఫ్ అనేది కొత్తగా రాలేదు. కశ్మీర్ లో పలుచోట్ల దాడులు చేసింది. 2024లో టీఆర్ఎఫ్ దాడిలో 9మంది చనిపోయారు. పలువురు గాయపడ్డారు. టీఆర్ఎఫ్ వరుసగా దాడులు చేస్తుంటే కేంద్రం ఏంచేస్తున్నట్లు? పహల్గాం ఉగ్రదాడి మన నిఘా సంస్థలవైఫల్యంకాదా? పహల్గాంఉగ్రదాడిబాధ్యత ఎవరిది? హోంమంత్రి లేదా ఐబీచీఫ్ ఎవరైనా రాజీనామా చేశారా? మణిపూర్లో అల్లర్లకు బాధ్యత ఎవరు అతీసుకుంటారు? ఆపరేషన్ సింధూర్‌కు మేమంతా ముక్తకంఠంతో మద్ద తిచ్చాం. మన సైనికులు ఎంతో ధైర్యసాహసాలతో పోరాడారు.

# ఉగ్రవాదంపై పాక్ మద్దతు ఆపేంతవరకు చుక్కనీరు ఇవ్వం: భారత్



**న్యూఢిల్లీ, జూలై29:** పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చినంతకాలం చుక్కనీరు ఇచ్చేది లేదని కేంద్రవిదేశాంగమంత్రి ఎస్. జైశంకర్ చెప్పారు. బుధవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ రక్తం, నీరు కలిసి ప్రవహించవని, ఉగ్రవాదానికి పాక్ మద్దతు ఇవ్వడం, నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక దేశం తనప్రధాన నదులను ఆ నదిపై హక్కులు లేకుండా మరొక దేశానికి, ప్రవహించడానికి అనుమతించిన ఒప్పందం ప్రపంచంలో ఏదీ లేదు. కాబట్టి ఇది ఒక అసాధారణ ఒప్పందం, మనం దానిని నిలిపివేసినప్పుడు, ఈ సంఘటన చరిత్రను గుర్తుచేసుకోవడం చాలా ముఖ్యం అని ఆయన అన్నారు. బహుశా వారు చారిత్రక విషయాలను మర్చిపోయినట్లు ఉన్నారంటూ పరోక్షంగా ప్రతిపక్షంపై విమర్శలు గుప్పించారు జైశంకర్. 1960 ఒప్పందంపై జైశంకర్ విమర్శలు ఈ ఒప్పందం గురించి 1960లో అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చేసిన ప్రకటనపై జైశంకర్ విమర్శించారు. 1960నవంబర్ 30న ఈ సభ నీటి సరఫరా లేదా ఇవ్వాల్సిన డబ్బు పరిమాణాన్ని నిర్ణయించాలా అని నేను తెలుసుకోవాలనుకుంటున్నాను అని ఆయన (నెహ్రూ) అన్నారు. ప్రజలు దానికి అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి కూడా పాకిస్తాన్ పంజాబ్ ప్రయోజనాల కోసం ఈఒప్పందాన్ని చేయనివ్వండి అని అన్నట్లు గుర్తుచేశారు. ఆర్టికల్ 370 సరిదిద్దాం, పాకిస్తాన్ ఉగ్రవాదానికి తనమద్దతును నిలిపివేసినంత వరకు సింధుజల ఒప్పందం నిలిపివేస్తామంటూ, కుండ బద్దలు కొట్టారు. రక్తం, నీరు కలిసి ప్రవహించవని మేం హెచ్చరించాం అంటూ పాకిస్థాన్ కు మరోసారి గట్టిగా, భారత్ హెచ్చరించింది. నీరు నిలిపివేయడంతో పాకిస్తాన్ తీవ్ర ఇబ్బందుల గుండా వెళ్లింది. అయితే ఇటీల ఆదేశంలో, భారీగా వర్షాలు వచ్చాయి.

# ఈడీ విచారణకు హాజరైన నటుడు ప్రకాశ్‌రాజ్..

**హైదరాబాద్, జూలై30:** బెట్టింగ్స్ యాప్స్ వల్ల తెలుగు రాష్ట్రాల్లో చాలా మంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు, వీటిని ఎక్కువగా, ప్రమోట్ చేయడంతోనే మరణాల సంఖ్య ఎక్కువవుతోంది. వారి, కుటుంబం వారిపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారు, వారు ఇలా అర్ధాంతరంగా, తనువూ చలించడం వల్ల వారి కుటుంబానికి కన్నీరే మిగిలింది. ఇటీవల ఈ బెట్టింగ్స్ యాప్స్ మరణాలు పెరుగుతుండడంతో ప్రభుత్వం చట్టపరమైన చర్యలకు దిగింది. దీనిలో, భాగంగా పలువురు సినీప్రముఖులకు విచారణకు రావాలంటూ, ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో, ప్రకాశ్‌రాజ్ ఈడీ విచారణకు హాజరయ్యారు. సినీప్రముఖులు బెట్టింగ్ యాప్స్ కేసులో పలువురు సినీప్రముఖులు ఈడీ విచారణకు రావాలంటూ, రానా, ప్రకాష్‌రాజ్, మంచులక్ష్మికి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో నటుడు ప్రకాశ్ రాజ్ ఈడీ ముందు హాజరయ్యారు. తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు జరుపుతోంది. బెట్టింగ్ యాప్‌లకి సంబంధించి మనీలాండరింగ్, హవాలా లావాదేవీల ఆరోపణలపై ఈడీ ఫోకస్ చేసింది. మొత్తం 36 బెట్టింగ్ యాప్స్‌కి సంబంధించిన ప్రమోషన్స్‌పై సెలబ్రిటీలపై కేసులు నమోదు చేశారు తెలంగాణ పోలీసులు. ఓ బెట్టింగ్ యాడ్ ప్రమోషన్‌లో ప్రకాష్‌రాజ్ నటించడంతో అతనిపైన కేసు నమోదైంది. 10రోజులక్రితం నోటీసులు ఇవ్వడంతో ఈరోజు ఈడీ ముందు హాజరయ్యారు ప్రకాష్‌రాజ్. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసుకు సంబంధించి, విచారణకు హాజరు కావాలని టాలీవుడ్ ప్రముఖ నటీనటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. బ్యాంక్ ఖాతాల వివరాలు తీసుకుని రావాలని ఈ నెల 23న విచారణకు రావాలని దగ్గుబాటి రానాను ఆదేశించింది. ఈ నెల 30న విచారణకు హాజరు కావాలని ప్రకాష్‌రాజ్‌కు, ఆగస్టు 13న






ఎంక్వైరీకి రావాలని మంచులక్ష్మికి నోటీసులు జారీ చేసింది. బెట్టింగ్ యాప్‌లతో జరిగిన అగ్రిమెంట్లు, బ్యాంక్ ఖాతాల వివరాలు తీసుకుని రావాలని టాలీవుడ్ సెలబ్రిటీలను ఆదేశించింది. ఇక ఇదే కేసులో పేర్లున్న మిగతా నటీనటులకు సైతం దశలవారీగా సమన్లు జారీ చేయనున్నట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. ఈ వ్యవహారంలో మొత్తం 29 మంది నటీనటులతో పాటు కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సలర్లపై విచారణ జరుగుతోంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, విశాఖపట్నంలో పోలీసులు నమోదు చేసిన నీ.ళిల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారిస్తోంది.

# ప్రకాశం బ్యారేజీకి భారీ వరద.. ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశాలు

**విజయవాడ, జూలై30:** విజయవాడలోని ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు పోటెత్తుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో కృష్ణా నదిలోకి భారీగా వరదనీరు చేరుతోంది. దీంతో బ్యారేజీ నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. ఈ పరిస్థితుల నేపథ్యం లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. లో తట్టు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచనలునదీ పరివాహక ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి సత్య ప్రసాద్ సూచించారు. తీర ప్రాంతాల్లోని గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వరద ఉధృ తి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్నిఅందించాలనిఅన్నారు. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలింపుపరిస్థితిని



దృష్టిలో పెట్టుకుని అవసరమైతే ప్రజలను ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అత్యవసర సహాయ సేవలు అందుబాటులో ఉంచాలని, 24 గంటల పాటు రెవెన్యూ, పోలీసు, రెస్క్యూ బృందాలు ప్రజల సేవలో ఉండాలన్నారు. ప్రజలు భయపడకుండా, అధికారులు ఇచ్చే సూచనలు పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళలో ఉండని వారికి నోటీసులు!

**హైదరాబాద్, జూలై30:** తెలంగాణలో డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఇళ్లు పొంది నివాసం ఉండని వారి కేటాయింపులు రద్దు చేయాలని యోచిస్తోంది. దాదాపు 37 శాతం మంది లబ్ధిదారులు ఇళ్లలో ఉండటం లేదు. నగరం వెలుపల ఉపాధి లేక కొందరు ఆసక్తి చూపడం లేదు. గ్రేటర్ హైదరాబాద్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు, ఖాళీ ఇళ్ల కేటాయింపులు రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం. డబుల్ బెడ్రూం ఇళ్లు పొందిన లబ్ధిదారులకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే డబుల్ బెడ్రూం ఇల్లు అద్దెకు ఇచ్చిన వారిపై చర్యలకు సిద్ధమైన సర్కార్. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకో బోతుంది. డబుల్ బెడ్రూం ఇళ్లు తీసుకుని దానిలో నివాసం ఉండని వారిపై ప్రభుత్వం చర్యలకు సిద్ధమయ్యిందని సమాచారం, డబుల్ ఇళ్లు పొందిన తర్వాత దానిలో నివాసం ఉండని వారి ఇళ్లు రద్దు చేసేందుకు ప్రభుత్వం రెడీ అవుతోంది. డబుల్ బెడ్రూం ఇళ్లు పొంది వాటిల్లో నివాసం ఉండకుండా. ఖాళీగా ఉంటున్న ఇళ్లను రద్దు చేయాలని ప్రభుత్వ విభాగాలు భావిస్తున్నాయి. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించి రెండు సవంత్సరాలు కావొస్తున్నా



ఇప్పటికీ దాదాపు 37 శాతం ఇళ్లలో లబ్ధిదారులు నివాసం ఉండటం లేదని అధికారుల దృష్టికి వచ్చింది. వీరిలో కొందరికి అప్పటికే సొంతిళ్లు ఉండటంతో వారు డబుల్ బెడ్రూం ఇళ్లలో నివాసం ఉండటం లేదు. ఇక మరికొందరికేమో నగర శివారు ప్రాంతాల్లో ఇళ్లు వచ్చాయి. దీంతో అక్కడకు వెళితే ఉపాధి లభిస్తుందో లేదోనని కొందరు లబ్ధిదారులు. వారికి కేటాయించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో నివాసం ఉండటానికి ఆసక్తి చూపడం లేదని సమాచారం. గ్రేటర్ హైదరాబాద్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై ఇటీవల నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ విషయం చర్చకు వచ్చినట్టు సమాచారం. ఈక్రమంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులకు ఇళ్లు ఇచ్చినప్పటికీ వారు వాటిల్లో ఉండటం లేదని.. అలాంటి వారి ఇళ్లను గుర్తించి కేటాయింపు రద్దు చేయాలని ప్రభుత్వం సూచించినట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి చర్యలు ప్రారంభించాలని హైదరాబాద్, దాని పరిసర జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఇప్పటికే కొందరు లబ్ధిదారులకు మొదటి విడత నోటిసుల జారీ చేసినట్టు రెవెన్యూ విభాగం వర్గాలు చెబుతున్నాయి. నిర్ణీత గడువులోగా ఇళ్లలోకి వెళ్లకపోతే కేటాయింపు రద్దు చేస్తామని నోటీసుల్లో పేర్కొంటున్నారు. ఇక డబుల్ బెడ్రూం ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారుల్లో చాలా మంది రోజూవారీ కూలి పని చేసుకునే వారు.. ఇళ్లలో పని చేసుకునే వారే ఉన్నారు. వీరికి శివారు ప్రాంతాల్లో ఇళ్లను కేటాయించడంతో. నగరం విడిచి వెళితే ఉపాధి దొరకదనే ఆందోళనతో ఆ ఇళ్లలో ఉండటం లేదు. అలానే డబుల్ ఇళ్లను అద్దెకివ్వడం, అమ్మడమూ నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని, కేటాయింపులనూ రద్దు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# బీసీసీఐ కార్యాలయంలో సెక్యూరిటీ గార్డ్ భారీ దొంగతనం

**బీసీసీఐ, జూన్30:** జూన్13న బీసీసీఐ కార్యాలయంలో భారీ దొంగతనం జరిగింది. అయితే ఈ విషయం వెంటనే బయటపడలేదు. స్టోర్ రూమ్ఆడిట్ సమయంలో స్టాక్ తక్కువగా ఉన్నట్లు తేలింది. దీంతో అధికారులు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ఫుటేజ్‌లో సెక్యూరిటీ గార్డు ఒక పెట్టెలో జెర్సీలను తీసుకెళ్తున్నట్లు కనిపించింది. దీనిపై పోలీసులు విచారణ ప్రారంభించారు. ఆన్‌లైన్ జూదానికి బానిసైన గార్డు ఈజెర్సీలను దొంగిలించినట్లు తేలింది. గార్డు మొత్తం 261 జెర్సీలను దొంగిలించాడు. వీటిలో 50 జెర్సీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వాటి విలువ రూ. 6.5లక్షలు అనిఅధికారులు తెలిపారు. గార్డు హర్యానాలోని ఒక ఆన్‌లైన్ డీలర్‌ను సోషల్ మీడియాలో సంప్రదించాడు. జెర్సీలను కొరియర్ ద్వారా అతనికి పంపించాడు. కార్యాలయంలో జరుగుతున్న పునరుద్ధరణ కారణంగా ఇవి స్టాక్ క్లియరెన్స్‌లో భాగమని చెప్పి డీలర్‌ను నమ్మిం చాడు. డబ్బంతా జూదంలో పోగొట్టుకున్నాడు. గార్డు డీలర్ నుంచి డబ్బు నేరుగా తన బ్యాంకు ఖాతాలోకి తెప్పించాడు. అయితే మొత్తం డబ్బును ఆన్‌లైన్ జూదంలో పోగొట్టుకున్నట్లు ఒప్పుకున్నాడు. పోలీసులు అతని బ్యాంక్





వివరాలను సేకరిస్తున్నారు. డీలర్ విచారణకు హర్యానా నుంచి పిలిపించబడ్డాడు. తాను జెర్సీలు దొంగిలించబడ్డాయని తెలియదని ఆయన తెలిపాడు. వీటి విలువ ఎంత ఉందో కూడా తెలియదని చెప్పాడు. పోలీసుల చర్యలు జూలై 17న మెరైన్ డ్రైవ్ పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు నమోదు చేశారు. గార్డుపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. మొత్తం దొంగిలించిన జెర్సీలను తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నంచేస్తున్నారు. పోలీసులు ఇంకా మిగిలిన జెర్సీలను కనుగొనడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ జెర్సీలు ఆటగాళ్ల కోసమా లేక అభిమానుల కోసమా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదని అధికారులు తెలిపారు. సంఘటనపై స్పందన ఈ ఘటనతో బీసీసీఐలో భద్రతా లోపాలపై ప్రశ్నలు లేవుతున్నాయి. కార్యాలయ పునరుద్ధ రణ పనులు జరుగుతున్న కారణంగా గార్డు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నాడని అధికారు లు చెబుతున్నారు. పోలీసులు గార్డు ఆన్‌లైన్ జూద ఖాతాలను కూడా పరిశీలిస్తున్నారు. అన్ని ఆధారాలు సేకరించిన తర్వాత గార్డుపై కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారు. ఈసంఘ టన భవిష్యత్తులో భద్రతా చర్యలు పెంచాల్సిన అవసరాన్ని చూపుతోంది.

# జీఎస్ఎల్వీ ఎఫ్16 ప్రయోగం

>> కిలోమీటర్ల ఎత్తులోని లో ఎర్త్ ఆర్బిట్ లో చేరనుంది. శ్రీహరికోటలో ప్రయోగ సన్నాహాలు 16 రాకెట్ ప్రయోగానికి శ్రీహరికోటలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇస్రో ఛైర్మన్ నారాయణన్ నేతృత్వంలోని బృందం తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాళమ్మ దేవాలయంలో ప్రయోగ విజయం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఈ ఉపగ్రహం భూమి పరిశీలన కోసం రూపొందించబడిందని ఛైర్మన్ తెలిపారు.

# భారీగా పెరిగిన పసిడి ధరలు

>> ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.75,360 గా నమోదైంది డిస్క్లైమర్: ఈ వ్యాసం కేవలం సమాచారం కోసం మాత్రమే అందించబడింది. ఇది విలువైన లోహాలు, వస్తువులు, స్టాకులు లేదా ఇతర ఆర్థిక పెట్టుబడులను కొనుగోలు చేయమని లేదా అమ్మమని చెప్పడం కాదు. ఈ వ్యాసంలోని సమాచారం ఆధారంగా ఎవరైనా నష్టాలు లేదా సమస్యలను ఎదుర్కొంటే, గ్రేనియమ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, భాగస్వాములు లేదా రచయితలు ఎలాంటి బాధ్యత వహించరు. కాబట్టి మీరు ఏవైనా లావాదేవీలు జరిపే ముందు నిపుణులను సంప్రదించి నిర్ణయం తీసుకోండి.

## 11 కేజీల 400 గ్రాముల బంగారం చోరీ - ఎస్బీఐలో 10 కోట్లకు లెక్కలు

>> లక్షలు దొంగలు ఎత్తుకెళ్లారు. దోపిడీ ఘటన సమాచారం వచ్చిన ప్పటి నుంచి రెండు రోజులుగా బ్యాంకు వద్ద డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగిస్తున్నారు. కుద వపెట్టిన బంగారు ఆభరణాలు ఒక్కోటి ఒక్కో క్యారెట్ టచ్లు ఉంటాయని కావున బంగారు ఆభరణాలు విలు వ రూ. 9.57కోట్లు ఉండవచ్చని ఎఫ్ఐఆర్లో నమోదు చేశారు. బ్యాంకు వద్ద మంగళవారం డిఎస్పి విలేక రులతో మాట్లాడుతూ సేఫ్ లాకర్లో ఉంచిన భారీ నగదు బంగారు ఆభరణాలు చోరీ చేసిన దుండగులు లాకర్ దిగువ భాగంలో ఉన్న మరో పెట్టెను తెరిచేందుకు విఫలయత్నం చేశారని చెప్పారు. గ్యాస్ కట్టర్తో దానిని తెరిచేందుకు ప్రయత్నించిన అది అందకపోవడంతో ఫలితం వారికి దక్కలేదన్నారు. దీనివల్ల ఈ లాకర్లో ఉన్న మరో 10 కేజీల బంగారం చోరీకి గురికాకుండా కాపాడబడిందని చెప్పారు. ఇదిలా ఉండగా దోపిడీ కావడానికి బ్యాంక్ అధికారుల నిర్లక్షమే కారణమని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. రెండు నెలల కిందట సిఐ బ్యాంకు ను పరిశీలించినప్పుడు డైనింగ్ హాల్కు అనుకుని ఉన్న కిటికీని భద్రత దృష్ట్యా మూసి వేసి గోడ కట్టాలని సూచించారు. ఆ కిటికీలోంచి దొం గలు సునాయాసంగా బ్యాంకులో చొరబడే ప్రమాదం ఉందని సిఐ హెచ్చరించారు. అయినప్పటికీ బ్యాంక్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ఘటన జరి గింది. అంతేకాకుండా నాలుగేళ్లుగా సెక్యూరిటీ గార్డును నియమించకపోవడం గమనార్హం.

## ధర్మస్థల ఒక్కటే కాదు.. బయటకు రాని అరాచకాలెన్నో..

>> ఒక వ్యక్తిని బలిపశువుగా చేసి, అసలు దోషులను తప్పించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఏకైక నిందితుడిని కోర్టు నిర్దోషిగా విడుదల చేయడం గమనార్హం. మిస్టరీగానే అనన్యభట్ హత్య అనన్య భట్ 2003లో కాలేజీ ట్రిప్లో అదృశ్యమైన ఎంబీబీఎస్ విద్యార్థిని అనన్యభట్ కేసు కూడా ఈ వివాదాలతో మళ్లీ వెలుగులోకి వచ్చింది. ఆమె తల్లి తన కూతురి కేసును తిరిగి విచారించాలని కోరుతున్నారు. ఆలయ యాజమాన్యంలోని పెద్దల పాత్రపై అనుమానాలు ఈ వివాదాలు ధర్మస్థల ఆలయ నిర్వహణ, ముఖ్యంగా ధర్మాధికారి డా. డి. వీరేంద్ర హెగ్గడే, ఆయన కుటుంబంపై కూడా ఆరోపణలు ఉన్నాయి. వీరేంద్ర వాగ్గడే రాజ్యసభ సభ్యుడు, పద్మవిభూషన్ గ్రహీత కావడంతో ఈ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేరాలను కప్పిపుచ్చడంలో ఆలయ యాజమాన్యంలోని పెద్దపెద్ద వ్యక్తు ప్రమేయం ఉందని ఆరోపణలు వస్తున్నాయి. కొనసాగుతున్న తవ్వకాలు కర్ణాటక ప్రభుత్వం దీన్ని సీరియస్ గా తీసుకుని, సిట్ను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో సిట్ ధర్మస్థల అటవీ ప్రాంతంలో శ్మశాన వాటికల్లో తవ్వకాలు చేపట్టింది. ప్రత్యేక పూజ చేసి సిట్ ఈ ఆపరేషన్ను ప్రారంభించింది. అసలు ఈ సామూహిక మరణాలు జరిగాయా? అసలు జరిగితే ఎందుకు జరిగాయి? అన్న కోణాల్లో సిట్ ఈ తవ్వకాలు చేపట్టింది. సుమారుగా 15 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతువరకు త్వవగా. ఎలాంటి అస్థిపంజర అవశేషాలు, ఇతర భౌతిక ఆధారాలు కూడా అధికారులకు లభించలేదు. అయినా మళ్లీ తవ్వకాలు జరపాలని సిట్ భావిస్తోంది.

# డీప్ ఫేక్ వీడియోస్

>> పంచుకోవద్దని పోలీసులు సూచించారు. తప్పుడు ప్రచారాలకు సహకరించరాదని హెచ్చరించారు. మీకు నకిలీ వీడియోలు కనిపిస్తే వెంటనే వాటిని రిపోర్ట్ చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## యూనివర్సల్ సృష్టి సంతాన సాఫల్య కేంద్రానికి తాళాలు

>> ఆరోపణలు రావడంతో అప్పట్లోనే వైద్యురాలు నమ్రతపై కేసు కూడా నమోదైంది. కొంతకాలం తర్వాత మళ్లీ విజయవాడ బెంజిసర్కిల్ రామ చంద్రనగర్ కంచుకోట వీధిలో యూనివర్సల్ సృష్టి సంతాన సాఫల్య కేంద్రాన్ని ప్రారంభిం చారు. వాస్తవానికి రిజిస్ట్రేషన్ యూనివర్సల్ పేరు ఉన్నా కార్యకలాపాలన్నీ సృష్టిటెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పేరుతోనే డాక్టర్ నమ్రత ఆధ్వర్యంలో నడుస్తున్నాయి.

# పరమ్ సుందరి రిలీజ్ డేట్ ఫిక్స్!

**బాలీవుడ్, జూన్30:** బాలీవుడ్ నటులు జాన్వీ కపూర్ మరియు సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజాచిత్రం పరమ్‌సుందరి. ఈ సినిమా విడుదలకు సంబంధించిన తాజా అప్‌డేట్‌ను మేకర్స్ విడుదలచేశారు. ఈరొమాంటిక్ డ్రామా ఆగస్టు 29న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. సినిమా వివరాలు పరమ్ సుందరి చిత్రానికి తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మ్యాడాక్ ఫిల్మ్ నిర్మిస్తోంది. మ్యాడాక్ ఫిల్మ్స్ తమ సోషల్ మీడియా వేదికగా ఈ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రం సౌత్ ఇండియా-నార్త్ ఇండియా లవ్‌స్టోరీగా తెరకెక్కు తోంది. భిన్న సంస్కృతులకు చెందిన ఇద్దరు వ్య క్తుల ప్రేమకథను ఈసినిమాలో ఆవిష్కరించను న్నారు. విడుదల తేదీ వాయిదాకు గల కారణాలు నిజానికి, పరమ్ సుందరి సినిమా మొదట జూలై నెలలో విడుదల కావాల్సి ఉంది. అయితే, కొన్ని ఊహించని కారణాల వల్ల సినిమా విడుదల





వాయిదా పడుతూ వచ్చింది. నిర్మాణ పనులు లేదా ఇతర సాంకేతిక కారణాల వల్ల ఈ జాప్యం జరిగిఉండవచ్చు. ఎట్టకేలకు, ఆగస్టు 29నసినిమా ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ వార్త జాన్వీకపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా అభిమానులలో ఉత్సాహాన్నినింపింది. ఈచిత్రంలో వారి కెమిస్ట్రీ ఎలా ఉండబోతుందో చూడటానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# మామన్ ఓటీటీలోకి ఎప్పుడంటే!

నటీనటులు కమెడియన్ల నుంచి హీరోలుగా మారడం తమిళ చిత్రసీమలో చాలా కాలంగా చూస్తున్న పరిణామం. ఈ కోవలోకి సంతానం తర్వాత వచ్చిన స్టార్ కమెడియన్ సూరి. సహజమైన నలుపు రంగు, సన్నని శరీరంతో హాస్యాన్ని అద్భుతంగా పండించగల సూరి, కొన్ని పాత్రలలో భావోద్వేగాలను కూడా అద్భుతంగా పలికించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. అలాంటి సూరి విడుదలై సినిమాతో హీరోగా మారారు. ఈ చిత్రం ఆయనకు భారీ విజయాన్ని అందించింది. సూరి హీరోగా విజయ పరంపర: మామన్ విడుదలై విజయం తరువాత, సూరి కథానాయకుడిగా పలు చిత్రాలు తెరకెక్కించడం మొదలుపెట్టారు. అలా ఆయన హీరోగా రూపొందిన మరో విజయవంతమైన చిత్రం మామన్. ప్రశాంత్ పాండ్యరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఈ ఏడాది మే 16వ తేదీన థియేటర్లలో విడుదలైంది. తక్కువ బడ్జెట్‌తో నిర్మితమైన ఈ చిత్రం, 40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అనూహ్య విజయాన్ని సాధించింది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ వేదికగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉంది. మామన్ ఓటీటీ విడుదల, కథాంశం మామన్ సినిమా ఆగస్టు 8వ తేదీ నుంచి జీ 5లో స్ట్రీమింగ్ కానుంది. కథ విషయానికి వస్తే, ఇన్బాకి గిరిజ అనే చెల్లెలు ఉంటుంది. ఆమె అంటే అతనికి ప్రాణం. ఆమె కొడుకు లడ్డూ అంటే ఇన్బాకు ఎంతో ఇష్టం. మేనమామ దగ్గర లడ్డూకి ఎంతో చనువు ఉంటుంది. ఇన్బాకి తన కుటుంబం పట్ల గల ప్రేమను చూసే రేఖ అతన్ని ప్రేమించి పెళ్లి చేసుకుంటుంది. అయితే, కుటుంబం పట్ల అతను చూపించే ఆ ప్రేమ పెళ్లి తర్వాత రేఖకి సమస్యగా మారుతుంది. దీని పర్యవసానంగా ఏం జరుగుతుంది ..





